


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

# స్టేట్ రౌండప్

STATE ROUNDUP

బుధవారం | 16 | జూలై | 2025 | పేజీలు: 09


## గిరిజన ఆశ్రమపాఠశాల విద్యార్థులే ర్యాంకులు సాధిస్తున్నారు

ప్రణాళిక బద్ధంగా చదివితే ఉత్తమ ర్యాంకులు సాధించవచ్చు

హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన

2





## కంటోన్మెంట్ ప్రాంతాన్ని అన్ని విధాలుగా

# సుందరీకరిస్తాం

## ఎంపీ ఈటల రాజేందర్




**తిరుమలగిరి జూలై15 (ప్రజాజ్యోతి):** కంటోన్మెంట్ ప్రాంతాన్ని అన్ని విధాలుగా సుందర ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించామని మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పాలక మండలి సమావేశం బోర్డు అధ్యక్షులు, బ్రిగేడియర్ ఎస్ రాజీవ్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశం అనంతరం ఎంపి మాట్లాడుతు కంటోన్మెంట్ ఏరియాలోని ఎంతో ప్రసిద్ధిగాంచి, మురికికూపంగా తయారైన రామన్నకుంట చెరువును స్థానిక ప్రజలు ఆహ్లాదకరంగా సేదతీరే విధంగా తయారు చేయనున్నట్లు తెలిపారు. పార్కులు ..మిగతా 2లో

## వచ్చే ఎన్నికల్లో బీజేపీదే

# విజయం

## తెలంగాణలో కొత్త రాజకీయ వాతావరణం

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు రాజకీయాలను రాష్ట్ర శ్రేయస్సు కోసం పార్టీ సిద్ధాంతాలను వ్యాప్తి చేయడానికి పోరాడాలని కోరుకుంటున్నానని అన్నారు. కోదాడలో జరిగిన మేధావుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రత్యర్థి రాజకీయ నాయకులు ఒకరిపై ఒకరు బురదజల్లుతున్నారని మరియు "పార్లమెంటుకు దుర్వినియోగం" అనే పదాలను ఉపయోగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయాల్లో, నాయకులకు వారి పార్టీ అనుబంధాలతో సంబంధం లేకుండా పార్టీ సిద్ధాంతాలపై విభేదాలు ఉండవచ్చు. కానీ వ్యక్తులపై అవమానకరమైన పదాలను ఉపయోగించడం తెలివైన పని కాదని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో కొత్త రాజకీయ వాతావరణాన్ని" సృష్టించడమే తన ఉద్దేశమని ..మిగతా 2లో



## సీఎం సహాయనిధి పేదలకు వరం

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్ మండలానికి చెందిన 6 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్, జూలై 15 (ప్రజా జ్యోతి):** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొందిన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పరిధిలోని కవ్వగూడ,పెద్ద గోల్కొండ, హమిదుల్లా నగర్,జూకల్,చిన్న గోల్కొండ గ్రామాలకు చెందిన 7 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కును స్థానిక నాయకులతో కలిసి మంగళవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో కూడా ముఖ్యమంత్రి సహాయ నిధి ఉండేది కానీ అది ఏ ఒక్కరికి సరిగా అందేది కాదన్నారు. తెలంగాణ ..మిగతా 2లో

## సీలింగ్ లాండ్‌లో అక్రమ నిర్మాణాలు..!!



ప్రభుత్వ సీలింగ్ భూములలో నిర్మాణాలకు ఎలా అనుమతి ఇస్తున్నారు?

అక్రమ నిర్మాణాలను ఎందుకు కూల్చివేయడం లేదు?

ఇందులో అధికారుల ప్రమేయం ఎంతా?

అధికారులు ప్రజలకోసం పని చేస్తున్నారా? లేక అక్రమ నిర్మాదారులకు దాసోహమయ్యారా?

6



## ప్రజా సమస్యల పట్ల ఇంత నిర్లక్ష్యమా...?

### బడంగ్పేట్ మున్సిపల్ అభివృద్ధి పనులపై సమీక్ష

**అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేసిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**

**మహేశ్వరం, జులై 15,(ప్రజా జ్యోతి):** ప్రజా సమస్యల పట్ల ఇంత నిర్లక్ష్యమా...? అంటూ అధికారులపై అసహనం వ్యక్తం చేసిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రంగూడ, మామిడిపల్లి, మల్లాపూర్ గ్రామాల్లో అభివృద్ధి పనులపై మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై అధికారులను నిలదీశారు. ప్రజలు ఎదుర్కొంటున్న ..మిగతా 2లో

## కంటోన్మెంట్ ప్రాంతాన్ని అన్ని విధాలుగా సుందరీకరిస్తాం



**మొదటి పేజీ తరువాయి...**

ఓపెన్ జిమ్ లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణాలు పక్కా ప్రణాళికలతో సుందరమైన కంటోన్మెంట్ గా తయారు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు.రాజీవ్ రహదారి,నాగపూర్ హైవే ఫ్లైఓవర్ కింద పోయిన భూములకు రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు జమ చేసిందన్నారు.హుస్సేన్ సాగర్ పక్కన ఉండటం వలన కంటోన్మెంట్ ఏరియాలో వర్షం వస్తే ఇళ్లల్లో 10అడుగుల వరకు నీళ్లు చేరుతున్నాయని తెలిపారు.303కోట్ల బోర్డు నిధులతో కంటోన్మెంట్ ఏరియాలోని వార్డులలో ఎక్కడ వర్షపు నీరు నిలవకుండా సివరేజ్ నాలాలతో బయటికి పంపించే విధంగా డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించనున్నట్లు తెలిపారు.సీతారామపురం ఏరియాలో అనేక కాలనీలు ఉన్నాయని,ఎప్పుడు వరదలు వచ్చినా మొట్టమొదట ముంపుకు గురయ్యే ప్రాంతమని,ఆ ప్రాంతంలో కూడా శాశ్వత పరిష్కారం చేయనున్నట్లు ఎంపి వివరించారు.పురాతన చరిత్ర కలిగిన రామన్నకుంట మురికి నీళ్లు దుర్గంధంతో వాసనలతో ఉందని,కుంటను వాకింగ్ ట్రాక్,పచ్చని చెట్లతో ప్రజలు సెద తీరేందుకు తీర్చిదిద్దనున్నామని వివరించారు.ముఖ్యంగా లే అవుట్ లలో ప్రజలు కోనుగోలు చేసిన ప్లాట్లకు అనుమతులు ఇవ్వాలని,వారిని ఇబ్బందులకు గురి చేయొద్దని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో సిఈఓ మధుకర్ నాయక్,జాయింట్ సిఈఓ పల్లవి,నామినేటేడ్ సభ్యురాలు భానుక నర్మద,చీఫ్ ఇంజనీర్ ఉమా శంకర్,వాటర్ వర్క్స్ సూపరింటిండెంట్ రాజ్ కుమార్,కంటోన్మెంట్ ఇంచార్జి డాక్టర్ వంశీ తిలక్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేదలకు వరం



**మొదటి పేజీ తరువాయి...**

రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఒక్కరికి చేయూతనిచ్చే విధంగాఆపదలో ఉన్న వారికి ఆదుకోవాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయనిధి గ్రామాలలో పేదవారికి కూడా అందజేయడం జరుగుతుందన్నారు. పోరాడు తెచ్చుకున్న తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి లబ్ధిదారునికి అందే విధంగా కృషి చేస్తున్నారన్నారు. ఇంకా ఎవరికైనా రాకుంటే విడతల వారీగా లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మెన్ దవనాకర్ గౌడ్, నాయకులు నీరటి రాజు ముదిరాజ్, చంద్రారెడ్డి, మహేందర్ ముదిరాజ్, శ్రీకాంత్ గౌడ్, రమేష్ యాదవ్, సత్యానందం, శ్రీనివాస్, మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో బీజేపీదే విజయం

**మొదటి పేజీ తరువాయి...**

బిజెపి అధ్యక్షుడు ఎబివిపి నుండి రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుండి తాను పార్టీ సిద్ధాంతం కోసం పనిచేశానని మరియు ఏదైనా తప్పు ఉంటే తన ప్రత్యర్థులను మాత్రమే విమర్శించానని అన్నారు.

రాష్ట్రంలో రాజకీయ వాతావరణాన్ని మంచి చేయడానికి యువత రాజకీయాల్లో రావాలని చేరాలని పిలుపునిచ్చారు. వాస్తవాలను నిర్ధారించకుండా తప్పుడు మరియు తప్పుడు వార్తలను వ్యాప్తి చేయడం ద్వారా రాజకీయ వాతావరణాన్ని కలుషితం చేయవద్దని బిజెపి చీఫ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను కోరారు. సామాజిక వైరాన్ని సృష్టించడానికి యువతను తప్పుదారి పట్టించవద్దని ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను కోరారు. “మీరు మీ వినోద కార్యక్రమాలతో మీ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేయవచ్చు. కానీ ప్రజల మనస్సులలో గందరగోళాన్ని సృష్టించే వాస్తవాలు లేని కథను విడుదల చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండండి” అని ఆయన అన్నారు.

ఒక రాజకీయ నాయకుడు పార్టీలో చేరేటప్పుడు తాను స్వీకరించిన నిజమైన పార్టీ సిద్ధాంతాన్ని ప్రజలలో వ్యాప్తి చేయడంలో



దూకుడుగా ఉండాలి. దూకుడు అంటే నాయకుడు తన ప్రత్యర్థులపై దుర్భాషను ఉపయోగించ రాదని అన్నారు

ధనవంతులు మరియు ఇతరులు మాత్రమే రాజకీయాల్లోకి వస్తారనే భావన ఉందని రావు అన్నారు మరియు యువత ప్రజలకు మరియు దేశానికి సేవ చేయడానికి రాజకీయాల్లో చేరాలని కోరారు. రాబోయే తరానికి ఉజ్వల భవిష్యత్తును తెచ్చే ఎటువంటి ద్రవ్య ప్రయోజనాల ప్రభావం లేకుండా ఎన్నికలు జరిగినప్పుడు నిజమైన ధర్మబద్ధమైన ప్రజాస్వామ్యం గెలుస్తుంది. అని ఈ సందర్భంగా అన్నారు

# గిరిజన ఆశ్రమపాఠశాల విద్యార్థులే ర్యాంకులు సాధిస్తున్నారు

**ప్రణాళిక బద్ధంగా చదివితే ఉత్తమ ర్యాంకులు సాధించవచ్చు...**

**హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన**

**తిరుమలగిరి జూలై15 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చర్చ పద్ధతిలో చదివినట్లయితే ఉత్తమ ర్యాంకులతో జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధిస్తారని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన పేర్కొన్నారు.కంటోన్మెంట్ నియోజకవర్గంలోని బోయినపల్లి బాపూజీనగర్ లో గల ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల,వాటర్ స్పోర్ట్స్ అకాడమీలను కలెక్టర్ మంగళవారం సందర్శించారు.ముందుగా ఆమె పాఠశాల ప్రాంగణంలోని సరస్వతి దేవి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేసారు.అనంతరం తరగతి గదులు,కంప్యూటర్ ల్యాబ్,లైబ్రరీ,హాస్టల్ లోని వంటశాల తదితర వసతులను పరిశీలించి విద్యార్థుల విద్యా పరిస్థితులను సమీక్షించారు.ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో స్నేహపూర్వకంగా ముచ్చటించి,10వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయుల బోధనలు



ప్రణాళికలతో పాటు తమ స్వంత ప్రణాళికలతో చదువుకోవాలని,ముఖ్యంగా చర్చ పద్ధతిని అనుసరిస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని అన్నారు.ఉన్నత గ్రేడ్ పాయింట్లను లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు.హైదరాబాద్ జిల్లా ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారని,విద్యార్థులు మరింత మెరుగ్గా రాణించేందుకు ఆశ్రమ పాఠశాలలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.10వ తరగతి ఫలితాల్లో పాఠశాల మండలంలో ప్రథమ స్థానం పొందడం,విటి సతీష్ 549మార్కులతో మండల టాపర్‌గా నిలవడం పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు.సిఎస్ఆర్ ఫండ్స్ సహకారంతో ఏర్పాటు చేసిన10డిజిటల్ క్లాస్ రూముల ద్వారా విద్యార్థులకు డిజిటల్ తరగతులు,కంప్యూటర్ విద్యను అందించడం,ఎన్ జి ఓ లు,ఉన్నతాధికారుల తోడ్పాటుతో పాఠశాలను మోడల్ పాఠశాలగా అభివృద్ధి చేస్తున్నందుకు ప్రధానోపాధ్యాయులు బాణోతు లాలు నాయక్ ను ఆమె ప్రత్యకంగా అభినందించి,పాఠశాల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.వసతి గృహంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తాగునీరు,ఆహారం విషయంలో సమస్యలు తలెత్తకుండా అన్ని రకాల జాగ్రత్తలు పాటించాలని,ముఖ్యంగా మెను ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని ఉపాధ్యాయులకు, సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఆర్ కోటాజీ,పాఠశాల వార్డెన్ లు రెబెక్క,ఎల్లమ్మ,ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పట్ల ఇంత నిర్లక్ష్యమా...?

**మొదటి పేజీ తరువాయి...**

సమస్యలపై అధికారుల నుంచి స్పందన లేకపోవడంపై ఆమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. “ప్రజలు ఇబ్బందులు పడుతుంటే, పనులు నత్తనడకన సాగితే ఎలా సాగుతుంది? బాధ్యతగల వైఖరిని ప్రదర్శించాలి,” అంటూ అధికారులను ఆమె హెచ్చరించారు.

డ్రైనేజీ వ్యవస్థ, సిసి రోడ్లు, స్ట్రీట్ లైట్స్, మంచినీటి సరఫరా, ఎస్ఎన్‌డీపీ నాలా వంటి కీలక



అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. నాణ్యతకు లోటుపడకుండా, వేగంగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో బడంగ్పేట్ మున్సిపల్ కమిషనర్ సరస్వతి,డిఈ వెంకన్న, ఏఈ హరీష్, ఏఓ అరుణ, టీపీవో కిరణ్, వర్క్ ఇన్స్పెక్టర్లు వినయ్ సంపత్, రాకేష్, కళ్యాణ్,ఎస్ఐ యాదగిరి, మేనేజర్ నాగేశ్వరరావు తో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దౌల్తాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల

# ప్రిన్సిపాల్‌గా వసంత



**దౌల్తాబాద్ జులై, 15(ప్రజాజ్యోతి):** దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా వసంత బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ప్రిన్సిపాల్ మాట్లాడుతూ "నేను కూడా ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లోనే చదివి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన ఏపిపిఎస్సి 2004లో ప్రభుత్వ జూనియర్ కళాశాల బాటని లెక్చరర్ గా ఉద్యోగం సాధించడం జరిగిందన్నారు. గత 2 దశాబ్దాలుగా వివిధ కళాశాలల్లో లెక్చరర్ గా బాధ్యతలు నిర్వహించి, ప్రమోషన్ లో భాగంగా ఈ కళాశాలకు ప్రిన్సిపాల్ గా రావడం జరిగిందన్నారు. కళాశాల అభివృద్ధికి, విద్యార్థులకు అవసరమయ్యే అన్ని వసతులను కల్పించడానికి తాను సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతిరోజూ కాలేజీ కి వచ్చి, బాగా చదివి ఉన్నత ఫలితాలు సాధించాలన్నారు. అదేవిదంగా మన కళాశాలలో ఉన్న 12మంది అధ్యాపకులు ప్రతిరోజూ సమయానికి కాలేజీ కి వచ్చి, క్లాసులు సమర్థవంతంగా నిర్వహించాలని అధ్యాపకులకు సూచించారు. విద్యార్థులకు విద్యతో పాటుగా, ఆటపాటల్లో కూడా శిక్షణ ఇవ్వాలన్నారు.



అధ్యాపకులు, స్థానికుల సహకారంతో ఇప్పటికే మన కళాశాలలో 108మంది విద్యార్థులు మొదటి సంవ్సరంలో అడ్మిషన్ తీసుకున్నారని, ఇంకా అడ్మిషన్లు పెరిగే విధంగా, స్థానిక ఉపాధ్యాయులు, నాయకులు సహకారం అందించాలన్నారు.

అలాగే స్థానిక హైస్కూల్ హెడ్మాస్టర్ శ్రీహరి రెడ్డి , ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ సాయిలు , స్థానిక నాయకులు వీరన్న , రిటైర్డ్ ఏంఈఓ బాబుసింగ్ , రిటైర్డ్ హెడ్మాస్టర్ ప్రభాకర్ "నూతన ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టిన ప్రిన్సిపల్ వసంత నీ మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. కళాశాల అధ్యాపకులు నీ సన్మానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీహరిరెడ్డి ,ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ సాయిలు , స్థానిక నాయకులు వీరన్న , రిటైర్డ్ ఏంఈఓ బాబుసింగ్ , రిటైర్డ్ హెడ్మాస్టర్ ప్రభాకర్ సార్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టిబి వ్యాధిపై విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహించాలి.



**తిరుమలగిరి జూలై 15 (ప్రజా జ్యోతి)** క్షయ వ్యాధిపై వైధ్యాధికారులు నిరంతరం ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహిస్తు,వ్యాధి నిర్మూలన కార్యక్రమాలు చేపట్టాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ కోరారు. మంగళవారం టిబి ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా సంజీవయ్య నగర్ వీకర్ సెక్షన్ కాలనీలో డాక్టర్ సాయిబాబా ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా కార్యక్రమానికి హాజరైన వైద్యులు కాలనీ వాసులకు క్షయ,మలేరియా,డెంగ్యూ వ్యాధుల గురించి అవగాహన కల్పించి చికిత్స అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు క్షయ వ్యాధి విషయంలో ప్రజలకు అపోహలు ఉన్నందున కంటోన్మెంట్ టిబి వైద్యులు బస్తిలలో అవగాహన నిర్వహిస్తు ప్రజలను చైతన్యవంతులుగా తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుష్మా,,విక్టోరియా,మహాదేవ్,సూపర్ వైజర్ రమేష్,జైసింహ,సుమిత్ర,లక్ష్మీ,షబానా,కాలనీ అధ్యక్షులు డిఎం అశోక్ కుమార్,వరప్రసాద్,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకై నిధులు విడుదల, శంకుస్థాపన చేసిన చంద్రాయనగుట్ట కాంగ్రెస్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే బోయనగేష్

**హైదరాబాద్, జూలై 15 (ప్రజా జ్యోతి)** :చంద్రాయనగుట్ట నియోజకవర్గం జంగంమెట్ డివిజన్లో ఈదమ్మ దేవాలయంలో సిసి రోడ్డు పనులను చంద్రాయన గుట్ట కాంగ్రెస్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే బోయనగేష్, కాంగ్రెస్ గ్రేటర్ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షుడు కాశమోని శ్యామ్ రావు ముదిరాజ్ ప్రారంభించారు. ఈ రోడ్డు పనులకు గాను రూ.5,10,000, ఎస్ఎస్ ఫ్లోరింగ్ పనులకు గాను రూ.2,50,000 మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మ్యారేజ్ బ్యూరో మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, ఈశ్వర్ సుధాకర్ రవీందర్ గౌడ్, ఇమామ్ భాయ్, మల్లేష్, అడ్వకేట్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు. నిధులు విడుదల చేసిన జిహెచ్ఎంసీ చార్మినార్ జోనల్ కమిషనర్ వెంకన్న,



ఈఇ సలావుద్దీన్, ఏఇ బిందు, వర్కింగ్ ఇన్స్ పెక్టర్ మహేష్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## నల్ల పోచమ్మ శ్రీశ్రీశ్రీ మహంకాళి దేవాలయం 103 వ వార్షిక బోనాల మహోత్సవం



**శేరిలింగంపల్లి,జూలై 15 (ప్రజాజ్యోతి):** నల్ల పోచమ్మ మహంకాళి దేవాలయం 103 వ వార్షిక బోనాల మహోత్సవంలో భాగంగా మంగళవారం ఉమ్మడి బోనాల పూజా కమిటీ అధ్యక్షుడు దొర్తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బ్రోచర్ ఆవిష్కరణ చేయడం జరిగినది. సబ్జిమండిలోని మహంకాళి మరియు నల్ల పోచమ్మ దేవాలయ ఘటం ఊరేగింపు మంగళవారం వైభవంగా జరిగింది. టప్పా చబుత్ర, లోథ్ క్షత్రియ నగర్ మలైమెట్ నటరాజ్ నగర్,కుమ్మరవాడి తదితర వీధుల గుండా సాగిన ఘటం ఊరేగింపునకు అన్ని ప్రాంతాల్లో ప్రజలు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి బోనాల పూజా కమిటీ ప్రధాన కార్యదర్శి కట్ట శ్రీనివాస్,కోశాధికారి దేశబోయిన గోపాల్,సలహాదారులు శ్రీ కట్ట రాజయ్య,సేనాపతి చంద్రశేఖర్,గూడబోయిన శివరత్నం, జలగరి వేణు,కట్ట శివరాజ్,బుర్ర వేణు కుమార్,కట్ట నర్సింగ్ రావు,అవుశెట్టి శ్యామ్ సుందర్,గుడుమని అశోక్ కుమార్,గాండ్ల నిరంజన్ బాబు,ప్యాట నంద కిషోర్ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జియాగూడలో ఘనంగా బోనాల ఉత్సవాలు ప్రారంభం

### 19, 20, 21 తేదీల్లో ఫలహారం బండి ఊరేగింపుకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టిన నిర్వాహకులు

**హైదరాబాద్, జూలై 15 (ప్రజా జ్యోతి) :** జియాగూడలోని ఇందిరానగర్ నల్ల పోచమ్మ ముత్యాలమ్మ దేవాలయంలో మంగళవారం నుంచి అమ్మవారి బోనాల ఉత్సవాలను ప్రారంభించారు. దేవాలయ కమిటీ, ఆది జాంబవ సంక్షేమ సంఘం సంయుక్తాధ్వర్యంలో అమ్మవారి దేవాలయంలో మైల పోలు, గంగ తెప్ప, పటం పూజలు నిర్వహించారు. అనంతరం నల్ల పోచమ్మ, ముత్యాలమ్మల కళ్యాణ మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒగ్గు కళాకారులు



అమ్మవారి కీర్తనలు, అమ్మవారి కథలతో భక్తులను అలరింపజేశారు. సాయంత్రం గనాదులచే పటం పూజలు అమ్మవారి పూజలు నిర్వహించి ఊరేగింపు చేపట్టారు. తదనంతరం అమ్మవారి ఘటాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు మాట్లాడుతూ ఈరోజు నుండి ప్రతిరోజు అమ్మవారి ఘటాల ఊరేగింపు ఉంటుందని పాతబస్తీతో సహా లాల్ దర్వాజా సింహవాయిని



బోనాల ఉత్సవాలతో పాటు అదే రోజున అనగా ఆదివారం జియాగూడలో బోనాల ఉత్సవాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఇందిరానగర్ నల్లపోచమ్మ ముత్యాలమ్మ దేవాలయం వద్ద ఈనెల 19, 20, 21 తేదీలలో జరిగే అమ్మవారి తొట్టెల ప్రతిష్టాపన, బోనాల సమర్పణ, అమ్మవారి ఒటినింపే కార్యక్రమం ఫలహారం బండి ఊరేగింపు తదితర బోనాల ఉత్సవాలకు ఆలయం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టినట్లు వివరించారు.

# బోనాల సమీక్ష సమావేశంలో కార్పొరేటర్ సామల హేమ



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 15 (ప్రజాజ్యోతి)** సికింద్రాబాద్ చిల్కలగూడ శ్రీకట్ట మైసమ్మ పోచమ్మ ఆలయంలో బోనాల పండుగ సమీక్ష సమావేశంలో కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు బోనాలు మన సంస్కృతి,మన గర్వం అని,ప్రతి ఏడాదిలాగే పండుగను భక్తి శ్రద్ధలతో నిర్వహించేందుకు తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు .మంచినీటి సదుపాయం,విద్యుత్ సరఫరా,ట్రాఫిక్ నియంత్రణ, పరిశుభ్రత పనులు తదితర అంశాలపై సంబంధిత అధికారు లతో సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ మహేందర్,దేవాదాయ ఇన్ స్పెక్టర్ అండాలు ,ఎస్సై ఆంజనేయులు,ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్,జి హెచ్ ఎం సి ఎఈ కౌశిక్,వాటర్ వర్క్స్ మేనేజర్ కుషాల్,శానిటేషన్ డిఈఈ వెంకటేష్,ట్రాన్స్ కో ఎఈశ్రీకాంత్,స్ట్రీట్ లైట్ సూపర్వైజర్ శ్రీకాంత్,ఆలయ కమిటీ సభ్యులు కుంటి కృష్ణ,శ్రీనివాస్,అమర్ నాథ్,జగన్,దేవేందర్,ధర్మవీర్,నాయకులు సాయి యాదవ్ మురళీ,లక్ష్మి,లలిత,పద్మ,అర్చన,చిట్టి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత షీ టీం భరోసా

## మహిళల భద్రత షీ టీం బాధ్యత

## మహిళల పట్ల తప్పు తప్పుగా ప్రవర్తిస్తే తాటతీస్తాం ఎస్సై శ్యాంసుందర్

## షీ టీం మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్టమైన చర్యలు తీసుకుంటుంది అవసరమైతే కౌన్సిలింగ్ కూడా ఇస్తుంది





**షాబాద్ జులై 15(ప్రజా జ్యోతి)** షాబాద్ మండల్ బోడంపహాడ్ గ్రామ శివారులోని మాజీ సర్పంచ్ యాదిరెడ్డి పొలంలో కలుపుతీస్తున్న మహిళలకు అవగాహన కల్పించిన ఎస్సై శ్యాంసుందర్ బృందం ఈ సందర్భంగా శ్యాంసుందర్ మాట్లాడుతూ మహిళ భద్రత రక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన బృందం అని అన్నారు. ఈ బృందం ముఖ్యంగా మహిళల పట్ల వేధింపులు దాడులను అరికట్టడానికి పనిచేస్తుందని అన్నారు. మహిళల పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే షీ టీం ఉచిత టోల్ ఫ్రీ నెంబర్కు కాల్ చేయాలనీ అన్నారు. మహిళలకు ఎక్కడ ఆపద ఎదురైన షీ టీం ముందుంటుందని అన్నారు. మహిళలకు బాలికలకు వారి హక్కుల భద్రత గురించి షీ టీం పని చేస్తుందని అని అన్నారు. బేధింపులకు పాల్పడిన వారిపై చట్టపైన చర్యలు తీసుకుంటుంది అదేవిధంగా కౌన్సిలింగ్ కూడా ఇస్తుందని అన్నారు.తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనను అనుక్షణం గ్రహిస్తూ ఉండాలని అన్నారు. పిల్లలు స్మార్ట్ ఫోన్లు వాడుతూ మంచికంటే చెడుని ఎక్కువ ఆచరించి చెడు దారి పడుతున్నారని అన్నారు. స్మార్ట్ ఫోన్లో వచ్చిన లింకులను ఓపెన్ చేయకూడదు, అదేవిధంగా ఓటీపీలను ఎవరికి పడితే వాళ్లకు చెప్పకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్యాంసుందర్ కానిస్టేబుల్స్ రవీందర్,మల్లేష్, రేష్మా బేగం,వైద్యనాథ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# దేవాలయాలకు మంజూరైన 30 లక్షల 61,000 చెక్కులను దేవాలయ కమిటీకి అందజేసిన పీఏసీ చైర్మన్ గాంధీ కార్పొరేటర్లు



**శేరిలింగంపల్లి,జూలై 15 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర సంస్కృతి ,సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా బోనాల పండుగను అంగరంగ వైభవంగా జరుపుకునేందుకు వీలుగా తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ని 92 దేవాలయాలకు గాను మంజూరైన రూ. 30,61,000/ ముప్పై లక్షల అరవై ఒక వెయ్యి రూపాయలు మంజూరైన నిధులను చెక్కుల రూపేణ దేవాలయాల కమిటీ ప్రతినిధులకు ఈఓ సత్యనారాయణ,కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్,నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి పంపిణి చేసిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి ,సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా కన్నుల పండుగ వాతావరణం లో అంగరంగ వైభవంగా బోనాలు జరుపుకోవాలని,అమ్మ వారి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకుంటున్నాను అని, పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వాడవాడలో బోనాల జాతర వేడుకలను ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకోవలనే ఉద్దేశ్యం తో నియోజకవర్గం లోని ప్రతి గుడికి బోనాల నిధులు మంజూరయేలా కృషి చేశానని,బోనాలు అంగరంగ వైభవంగా జరుపుకునేల బోనాలు నిర్వహించు కొనేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నాని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని మతాల ప్రజలు అంగరంగా వైభవంగ పండుగలు జరుపుకునేల కృషి చేస్తున్నారు అని,పీఏసీ చైర్మన్ గాంధీ తెలియ చేసారు. అన్ని రంగాలలో తెలంగాణ ను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు తీసుకెళ ్తున్నారని పిఏసి చైర్మన్ గాంధీ కొనియాడార .బోనాల సందర్భంగా ప్రతి గుడి వద్ద అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేసి కన్నుల పండుగ వాతావరణం లో బోనాలు జరిగేలా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండ అన్ని రకాల వసతులు కలిపిస్తూ ప్రశాంత వాతావరణం కలిపించామని,బోనాలు ఎంతో అంగరంగ వైభవంగా జరిగేలా చూడలని అధికా రులకు పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు . ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళ లు,దేవాలయాల కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రాక్ స్టోన్ క్రషర్ పరిశ్రమ పై తగిన చర్యలు తీసుకోవాలి

## ఎఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దత్తు నాయక్




**మహేశ్వరం, జులై 15,(ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం ఎయిర్పోర్ట్ గేటు కపిల్ చిట్ ఫండ్ కంపెనీ ఆపోజిట్ లో రాక్ స్టోన్ క్రషర్ పరిశ్రమ. ఈ పరిశ్రమ కొంత భాగం మామిడిపల్లి రెవిన్యూ బాలాపూర్ ప్రాంతానికి కూడా ఉంటుంది ఈ పరిశ్రమలో పని చేస్తున్న కార్మికుడు వికాస్ వయసు 25 సంవత్సరాలు,ఒరిస్సా రాష్ట్రం నుంచి వచ్చి రంగనాయకుల కాలనీలో నివాసం ఉంటున్నారు. తేదీ 14/07/2025 రోజున రాత్రి విధులకు రాక్ స్టాండ్ క్రషర్ పరిశ్రమలో సెక్యూరిటీ గార్డ్ గా విధులకు వెళ్లారు అందులో విధుల్లోకి ఉండగానే వారి కంపెనీ వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. క్రషర్ కంపెనీలో పని చేసే కార్మికులకు కనీస సేఫ్టీ పాటించాలి అనే నిబంధన కూడా తెలియకుండా కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్న యజమానులపైతెగిన చర్యలు తీసుకొని వారి కుటుంబానికి ఆదుకోవాలని ఏఐటీయూసీ, స్థానిక నాయకులతో ఆధ్వర్యంలో ఆందోళన చేయడం జరిగింది. మాజీ కార్పొరేటర్ నైతం పవన్, ఏఐటియుసి నాయకులు కె. రాజు వేణు గౌడ్, ఎస్సై దయాకర్ రెడ్డి యాజమాన్యంతో చర్చలు జరిపి ఆరు లక్షల 50 వేల రూపాయలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా యాక్సిడెంట్ చేసిన వాహనం తో ఇన్సూరెన్స్ వారి కుటుంబానికి వస్తుందని హామీ ఇచ్చారు. కార్మికుల కనీస సేఫ్టీ పాటించని యాజమాన్యాలపై తగిన చర్యలు తీసుకోవాలని ఏఐటియుసి, స్థానిక మాజీ కార్పొరేటర్ కార్పొరేటర్ నైతం పవన్, వేణు గౌడ్, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు పి దేవేంద్ర గౌడ్ కే రాజు భాస్కర్ చంద్రశేఖర్ శ్రీరామ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ వ్యాప్తంగా సైబర్ మోసాలపై అవగాహన డ్రైవ్ నిర్వహిస్తున్న ఎస్ బి ఐ





**శేరిలింగంపల్లి, జూలై 15 (ప్రజాజ్యోతి):** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ వారాంతంలో తెలంగాణ అంతటా భారీ సైబర్ మోసాల అవగాహన డ్రైవ్‌ను నిర్వహించింది, ఇది భారతదేశంలోని అతిపెద్ద బ్యాంకు అయిన ఎస్బిఐ చేపట్టిన అతిపెద్ద కార్యక్రమాలలో ఒకటి. పార్కులు, మెట్రో స్టేషన్లు, ఇండోర్ స్టేడియంలు, సూపర్ మార్కెట్లు, పంచాయతీ కార్యాలయాలు, పాఠశాలలు,పెన్షనర్ల సంఘాలు వంటి 40 కి పైగా ప్రజా ప్రదేశాలలో ఈ ప్రచారం జరిగింది ఇది అన్ని వర్గాల పౌరులను చేరుకుంది. సైబర్ మోసాల ముప్పు పెరుగుతుండటం, వ్యక్తిగత,ఆర్థిక సమాచారాన్ని కాపాడుకోవడం యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించే ఈ డ్రైవ్‌లో 1,000 మందికి పైగా ఎస్బిఐ సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు. ఈ చొరవ సమాజంలోని వివిధ వర్గాల నుండి ఉత్సాహభరితమైన భాగస్వామ్యాన్ని పొందింది,నేటి డిజిటల్ ల్యాండ్‌స్కేప్‌లో దాని సకాలంలో ఔచిత్యానికి విస్తృతంగా ప్రశంసలు అందుకుంది. అవగాహన సెషన్లలో అనేక రకాల ఆకర్షణీయమైన సమాచార కార్యకలాపాలు ఉన్నాయి, వీటిలో ప్రజల దృష్టిని ఆకర్షించడానికి మరియు కీలక సందేశాలను సమర్థవంతంగా అందించడానికి పెద్ద స్క్రీన్‌లపై విద్యా ఆడియో మరియు వీడియో కంటెంట్‌ను ప్రదర్శించడం జరిగింది. డిజిటల్ ప్రదేశంలో సురక్షితంగా ఉండటానికి సులభంగా అర్థం చేసుకోగల చిట్కాలు,రిమైండర్‌లను అందించడానికి సమాచార కరపత్రాలు పంపిణీ చేయబడ్డాయి. ప్రత్యక్ష ప్రదర్శనలు సాధారణ మోసపూరిత పద్ధతులను ప్రదర్శించాయి,మోసపూరిత సందేశాలు, కాల్‌లను స్వీకరించిన వ్యక్తిగత అనుభవాలను హాజరైనవారు బహిరంగంగా పంచుకున్నారు, ఇది సెషన్‌లను సాపేక్షంగా మరియు సమాచారంగా మార్చింది. ఈ డ్రైవ్‌కు జనరల్ మేనేజర్ సతీష్ కుమార్ డిప్యూటీ జనరల్ మేనేజర్ బిపిన్ కె సింగ్, ప్రాంతీయ మేనేజర్లు,అసిస్టెంట్ జనరల్ మేనేజర్లు బ్రాంచ్ మేనేజర్లు నాయకత్వం వహించారు. ప్రజలతో వారి సంభాషణలలో,నాయకత్వ బృందం ప్రబలంగా ఉన్న మోసపూరిత వ్యూహాలను వివరించింది,సైబర్ బెదిరింపుల నుండి కస్టమర్లు తమను తాము రక్షించుకోవడానికి సహాయపడే ముఖ్యమైన చిట్కాలను పంచుకుంది.

# యెన్కెపల్లి రైతులకు ప్రభుత్వం న్యాయం చేయాలి

**బీఆర్ఎస్ నాయకుడు పట్లోళ్ల కార్తీకరెడ్డి**

**యెన్కెపల్లి లో కొనసాగుతున్న రైతుల రిలే నిరాహార దీక్షలు**



మొయినాబాద్ జూలై 15(ప్రజా జ్యోతి) హైదరాబాద్ నగర శివారు మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని యెన్కెపల్లి లోని సర్వే నంబర్ 180లో ఎన్నో ఏళ్ల నుంచి సాగుచేసుకుంటున్న రైతులను అక్కడి నుంచి తరలించి గోశాల ఏర్పాటు చేయలనుకోవడం సరైనది కాదని..యెన్కెపల్లి రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేయాలని బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం యెన్కెపల్లి రైతులు రిలేనిరాహార దీక్ష కొనసాగింది. వారికి సంఘీభావంగా మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు తరలివెళ్లారు. కార్తీన్రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని రైతులతో మాట్లాడారు. పూర్తి వివరాలను ఆడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుంచి సాగు చేసుకుంటున్న భూముల్లో నుంచి రైతులను వెళ్లిపోవాలని ప్రభుత్వం చెప్పడం సరైనది కాద న్నారు. నిరుపేదలైన రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నగర శివారులో ఎంతో విలువైన భూముల్లో గోశాల ఏర్పాటు చేయడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. తెలంగాణలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమని అప్పుడు రైతులకు న్యాయం చేస్తామని హామీనిచ్చారు. యెన్కెపల్లి రైతుల ఐక్యతను ప్రభుత్వ అధికారులు దెబ్బ తీయాలని చూస్తున్నారని ఆరోపించారు. అందు కోసమే కొందకొందరిని పిలిచి ఇళ్ల స్థలాలు ఇస్తున్నారని విమర్శించారు. అందరిని పిలిచి. యెన్కెపల్లి గ్రామంలోనే సభ ఏర్పాటు చేసి ఇళ్ల స్థలాలు ఇస్తామని గ్రామస్థులకు చెప్పాల్సింది పోయి ఇలా వ్యవహరించడం మంచి పద్దతి కాదన్నారు. యెన్కెపల్లి రైతులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఆయన వెంట రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి అనంతరెడ్డి, బి ఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా మహిళ సంగం అధ్యక్షురాలు స్వప్న,దేశమళ్ల అంజనేయులు, మండల పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకట్రెడ్డి, శ్రీహరియాదవ్, రవియాదవ్, మోర శ్రీనివాస్, నరోత్తంరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కుమ్మరి రాము, యెన్కెపల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల శ్రీనివాస్, డప్పు కరంచంద్, కావలి సుభాష్ ముదిరాజ్, కుమ్మరి శ్రీనివాస్, రవి ముదిరాజ్, ప్రవీణ్ రెడ్డి, సురేష్ యాదవ్, న్యాలటి విగ్నేష్, అరవింద్ రజక, పరమేష్, మోత్కుపల్లి సునీల్ రైతులు ఉన్నారు. కాగా 9వ రోజు కూడా యెన్కెపల్లి రైతుల రీలే నిరాహార దీక్ష కొనసాగింది. ఇళ్ల స్థలాలు ఇస్తామని రెవెన్యూ అధికారులు చెప్పిన అక్కడే భీష్మించి కూర్చున్నారు. వీరికి బీజేపీ మద్దతు కొనసాగుతూనే ఉంది.

## మంచి నీటి ట్యాంక్ ప్రారంభించిన హరి శంకర్ రెడ్డి



మేడిపల్లి , జులై 15, (ప్రజాజ్యోతి) : పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ వెస్ట్ క్రాంతి కాలనీ పోచమ్మ దేవాలయం కమ్యూనిటీ హాల్ లో మాజీ కార్పొరేటర్ దొంతిరి హరి శంకర్ రెడ్డి తన సొంత నిధులతో వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షాకార్యదర్శులు భక్తిశ్వర్, కళ్యాణ్, క్రిష్ణయ్య, నర్సింహులు,శివరాజు, మల్లారెడ్డి, విజయ్ నాయక్,తిరుమలేష్, శ్రీనివాస్, యాదగిరి,క్రిష్ణ స్వామి, పాండు, శ్రీనివాస్, క్రాంతి, కాలనీ పెద్దలు, అశోషియేషన్ సభ్యులు, మహిళలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



కేశంపేట జూలై 15 ప్రజాజ్యోతి మూర్చరోగంతో బాధపడుతూ కొంతకాలంగా మనస్థాపానికి గురై పురుగుల మందు తాగిన ఘటన నరహరి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి కేశంపేట మండల పరిధిలోని దేవుని గుడి తండాకు చెందిన నేనావత్ శీను వయసు 26 కొన్ని సంవత్సరాల నుండి మూర్చ రోగంతో బాధపడుతూ బాధ భరించలేక జీవితం మీద విరక్తి చెంది 13 తారీకు ఆదివారం నాడు సాయంత్రం 6 గంటల సమయంలో పురుగుల మందు తాగినట్లు అతని భార్య కమిలితో చెప్పడంతో ఆమె బంధువుల సహాయంతో షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు శీను పరిస్థితి విషమించడంతో డాక్టర్ సలహా మేరకు ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు ఉస్మానియా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ15 తారీకు మంగళవారం ఉదయం 6 గంటలకు మృతి చెందాడని డాక్టర్లు తెలిపారు ఇట్టి విషయమై కేశంపేట పోలీస్ స్టేషన్లో శీను భార్య కమ్లి ఫిర్యాదు చేసింది ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నరహరి తెలిపారు

## లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ జులై 15(ప్రజా జ్యోతి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పలువురు పేదలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత లేక లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి లి సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/- , ల ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంర్ఫ్) ని మంజూరు చేయించి ఈరోజు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 125 డివిజన్ గాజులరామారం వాసులు ఉంగరాల వెంకటేశ్వర్ రావు - రూ 42,500/-, సిరా కేదార్నాథ్ రూ 60,000/-, గోమారం జయ లక్ష్మి రూ. 47500/- , 127 డివిజన్ గిరి నగర్ వాసులు తసీన్ బేగమ్ రూ. 33,500/-, 128 డివిజన్ వల్లభాయ్ పటేల్ నగర్ వాసులు నల్ల అరుణ్ కుమార్ గౌడ్ రూ. 42,500/-, 131 డివిజన్ కుత్బుల్లాపూర్ వాసులు పున్న రఘునాథ్ రూ. 60,000/- , పరిపటి అజిత రూ . 35,000/-, 132 డివిజన్ జీడిమెట్ల వాసులు నారెడ్ల కార్తీక్ రెడ్డి రూ. 40,000/-, ఖతీజ బీ రూ. 30,000/-, ధమ్మని సత్యనారాయణ రూ. 60,000/-, ప్రగతి నగర్ వాసులు కె . శ్రీదేవి రూ. 60,000/-, బౌరంపేట్ మొహమ్మెద్ బిబి గారికి రూ. 50,000/-, అఖీనబోయిన మాణెమ్మ రూ. 60,000/-, మడి ప్రేమలత రూ. 60,000/-, దూలపల్లి వాసులు సురుకొంటి శివ రాణి రూ. 49,000/-, అడల ప్రకాష్ గారికి రూ. 60,000/-, బాచుపల్లి వాసులు జెర్మయ్య రామనాథుల రూ. 60,000/-, సయ్యద్ అహ్మద్ అలీ గారికి రూ. 60,000/-, కర్రీ ప్రసన్న కుమార్ రూ. 30,000/- సీఎంర్ఫ్ -మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు మరియు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..

## ప్రజలు సుఖసంతోషాలతో చల్లగా ఉండాలి

**ఘనంగా అమ్మవారి ఫలహారం బండి ఊరేగింపు పాల్గొన్న**

**అందెల శ్రీరాములు యాదవ్**



మహేశ్వరం, జులై 15, (ప్రజా జ్యోతి) ప్రజలు సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు.మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని తుక్కుగూడ టౌన్ లో మున్సిపాలిటీ బీజేవైఎం అధ్యక్షులు బరిగెల రాకేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆషాడ మాస బోనాల సందర్భంగా పలహారం బండి ఊరేగింపును ఘనంగా నిర్వహించారు..ఈ యొక్క కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు రాకేష్ గౌడ్, మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు మాజీ చైర్మన్ బరిగెల హేమలత రాజు గౌడ్, శ్రీరాములు ని ఘనంగా సత్కరించారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతాసుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, మాజీ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు రచ్చ లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్లు రాజమోని రాజు ముదిరాజ్, బిజెపి సీనియర్ నాయకులు శ్రీనివాస్ నాయక్, రాజు ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు సుదర్శన్ యాదవ్, మాజీ సర్పంచ్ సదా మల్లారెడ్డి, అమరేందర్ రెడ్డి, చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, కొంతం జంగారెడ్డి, జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు రాఘవేందర్ ముదిరాజ్, మీర్పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు ముఖేష్ ముదిరాజ్, యువమోర్చా నాయకులు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## సౌభాగ్యనగర్ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

### కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి



ఎల్బీనగర్ జులై15 ప్రజా జ్యోతి ప్రతినిధి ఈ రోజు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సౌభాగ్యనగర్ కాలనీ కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి కాలనీలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీలో ఎక్కడ చూసినా చెత్తాచెదారం పేరుకుపోయి కుప్పలుగా ఉన్నాయనీ వాటిని వెంటనే తొలగించాలని కాలనీ వాసులు కార్పొరేటర్ గారిని కోరడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ సంబంధిత విభాగం సిబ్బందితో కాలనీలో పేరుకుపోయిన చెత్తకుప్పలను తొలగించడం జరుగుతుందని, ఎప్పటికప్పుడు రోడ్లు శుభ్రపరచుకోవాలని సంబంధిత పారిశుద్ధ్య కార్మికులకు సూచనలు ఇవ్వడం జరిగింది మరియు వీలైనంత త్వరగా ఒకటొకటిగా కాలనీలోని ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని కాలనీవాసులకు హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు నందకిషోర్,ఆంజనేయులు,అదిశేషు విష్ణు, లక్ష్మణ్,విద్యారెడ్డి,వెంకటేశ్వర్లు, జంగారెడ్డి, సుమన్, , శ్రీనివాస్ రెడ్డి మరియు తదితరులు ఉన్నారు.

## జూలై 27న పివైఎల్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశం

### ముఖ్యఅతిథిగా కేంద్ర సమాచార మాజీ కమీషనర్ మాడభూషి శ్రీధర్



మహేశ్వరం, జులై 15,(ప్రజా జ్యోతి) హైద్రాబాద్ లో జూలై 27న ప్రోగ్రెసివ్ యూత్ లీగ్ (పి.వై.ఎల్) రాష్ట్ర స్థాయి జనరల్ కౌన్సిల్ మార్క్స్ భవన్, విద్యానగర్ లో జరగనున్నట్లు పి.వై.ఎల్ రాష్ట్ర అధ్యక్షులు కె. ఎస్ ప్రదీప్ తెలిపారు. మార్క్స్ భవన్ లో గ్రేటర్ హైద్రాబాద్ సమావేశం జరిగింది. ఈ కౌన్సిల్ కి ప్రధాన వక్తగా కేంద్ర సమాచార మాజీ కమీషనర్ మాడ భూషి శ్రీధర్ హాజరవుతారని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు లేకపోవడంతో డ్రగ్స్, గంజాయి సేవిస్తూ తమ జీవితాలను కోల్పోతున్నారని, ప్రభుత్వం పట్టీ పట్టనట్లు ఉందని అన్నారు. కల్తీ కల్లు యదేచ్ఛగా అమ్ముతున్నా, ప్రభుత్వం అబ్కారీ అధికార యంత్రాంగం ఏమి చేస్తుందని ప్రశ్నించారు. బెల్ట్ షాపులు, కల్తీ కల్లు దుకాణాలు మూసివేయాలని డిమాండ్ చేశారు. యువత సమస్యపై బలమైన ఉద్యమాలు చేపట్టేం దుకు ఈ జనరల్ కేన్సిల్ జరుపుతున్నామని, జయప్రదం చేయాలని వారు కోరారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం రవి కుమార్ మాట్లాడుతూ యువతకి ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.వై.ఎల్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షకార్యదర్శులు బి. ఎస్ కృష్ణ, కొల్లూర్ భీమేష్, సహాయ కార్యదర్శి బాలు, కోశాధికారి ప్రకాష్, సభ్యులు రాజు, ఆంజనేయులు, వంకాయల సురేష్, నరేష్, సాయి, నరేందర్ పాల్గొన్నారు.

# సీలింగ్ లాండ్‌లో అక్రమ నిర్మాణాలు

**ప్రభుత్వ సీలింగ్ భూములలో నిర్మాణాలకు ఎలా అనుమతి ఇస్తున్నారు?**

**అక్రమ నిర్మాణాలను ఎందుకు కూల్చి వేయడం లేదు?**

**ఇందులో అధికారుల ప్రమేయం ఏంతా?**

**అధికారులు ప్రజలకోసం పని చేస్తున్నారా? లేక అక్రమ నిర్మాదారులకు దాసోహమయ్యారా?**




మేడిపల్లి జులై15(ప్రజాజ్యోతి ):- పీర్జాదిగూడ మున్సిపల్ పరిధిలో మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులు నిద్రమత్తులో ఉన్నారా? అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వానికి చెందిన సీలింగ్ భూములలో భవనాలు నిర్మాణం అవుతుం డటంతో ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. పీర్జాదిగూడ మున్సిపాలిటీ పరిధిలోని పర్వతాపూర్ రెవెన్యూ పరిదిలో సాలార్జంగ్ కంచె సర్వే నంబర్ 1లొ ప్రభుత్వ సీలింగ్ భూములలొ పెద్ద ఎత్తున కట్టడాలు నిర్మిస్తున్నారు. సీలింగ్ భూమి లొ కట్టిన ఎవరూ అడగరనే నమ్మకంతో రియల్టర్ మాఫియా యుద్ధప్రాతిపదికన నిర్మాణాలు చేపడుతోంది.

**అధికారుల మౌనం ఎందుకు?**

గతంలో అర్ డి ఓ,మేడిపల్లి రెవెన్యూ అదికారులు కూల్చిన ,మల్లి నిర్మాణం చేపట్టడం పనులు యుద్ధప్రాతి పదికన అయిపొయాయి. తహశీల్దారు కు అన్ని తెలిసె జరుగుతున్నాయా.? ఈ అక్రమ నిర్మాణాలపై సంబంధిత మున్సిపల్ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు మూగబోయారు. ప్రభుత్వ భూములను కబ్జా చేసి ఆస్తులుగా మారుస్తున్న దందాకు కొందరు అధికారుల సహకారం ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?

**ప్రభుత్వానికి కోట్ల రూపాయల నష్టం**

ఈ సీలింగ్ భూములను వాస్తవానికి ప్రభుత్వ అవసరాల కోసం ఉపయోగించాలి. కానీ నిర్మాణాలు పూర్తయ్యాక వీటిని ఖరీదైన ఫ్లాట్లుగా విక్రయించి ప్రైవేట్ వ్యక్తులు లాభపడుతున్నారు. దీనివల్ల ప్రభుత్వానికి నేరుగా కోట్ల రూపాయల నష్టం వాటిల్లనుంది.

**హైడ్రా అధికారులు ఏం చేస్తున్నారు?**

సమాచారం తెలిసినప్పటికీ, హైడ్రా అధికారులు మౌనంగా వ్యవహరించడం గమనార్హం.

ఈ వ్యవహారంలో అధికారుల మౌనం, నిర్లక్ష్యం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రజలు హైడ్రా అధికారులపై కూడా విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు.

# హత్య కేసులో నలుగురు వ్యక్తులపై రౌడీ షీటర్ ఓపెన్



బషీరాబాద్ జులై 15 ప్రజాజ్యోతి బషీరాబాద్ మండలం నవల్గా గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులపై హత్య కేసులో రౌడీషీటర్ ఓపెన్ చేయడం జరిగిందని బషీరాబాద్ ఎస్ఐ పి శంకర్ ఒక ప్రకటన తెలిపిన వివరాల ప్రకారంబషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నవల్గా గ్రామంలో తేదీ 4 ఫిబ్రవరి 2025 నవల్గా గ్రామ శివారులోని తాతగుడి వద్ద జరిగిన మాల స్యామప్ప, తండ్రి ఆశప్ప, వయసు 38 సంవత్సరాలు యొక్క హత్య కేసులో అదే గ్రామానికి చెందిన నిందితులు అయినటువంటి

1) మాల సుగుణమ్మ, భర్త: నరసప్ప, వయసు 40 సంవత్సరాలు, వృత్తి కూలీ

2) మాల శివకుమార్ శివప్ప, తండ్రి : నరసప్ప, వయసు 27 సంవత్సరాలు, వృత్తి :డ్రైవర్.

3) కొత్త విజయ్ కాంత్, తండ్రి: కిష్టయ్య, వయసు28 సంవత్సరాలు, వృత్తి: కూలీ.

4) గొట్టిగ విశ్వనాథ్, తండ్రి: మైసప్ప, వయసు 29 సంవత్సరాలు, వృత్తి: కూలీ

అను నేరస్తులను గతంలోనే బషీరాబాద్ పోలీస్ వారు అరెస్టు చేసి అనంతరం జుడీషియల్ రిమాండ్ కు తరలించడం జరిగింది. అనంతరం బషీరాబాద్ ఎస్ఐ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు,




భవిష్యత్తులో ఇటువంటి నేరచర్యలు పునరావృతం కాకుండా చూసేందుకు పాత నేరస్తులైన ఈరోజు




నలుగురిపై నిఘా ఉంచడం కోసం హత్య కేసులో నిందితులుగా ఉన్నటువంటి నలుగురు వ్యక్తులపై రౌడీ షీటర్ ఓపెన్ చేయడం జరిగింది ఎస్ఐ పి శంకర్ తెలిపారు.

# 4 నుండి 6 వయస్సులో డిటిపి
# పోలియో బూస్టర్‌ను వేయించాలి

డాక్టర్ కర్రా రమేష్ రెడ్డి, కన్సల్టెంట్ పీడియాట్రిషియన్,



జూబ్లీహిల్స్,జూలై15(ప్రజాజ్యోతి) : రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి 4 నుండి 6 సంవత్సరాల వయస్సులో డిటిపి పోలియో బూస్టర్‌ను వేయించాలని పీడియాట్రిషియన్లు సూచిస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కర్రా రమేష్ రెడ్డి, ( కన్సల్టెంట్ పీడియాట్రిషియన్ ) మాట్లాడుతూ పిల్లల టీకా ప్రయాణంలో కీలకమైన ప్పటికీ, తరచుగా విస్మరించబడే దశగా గుర్తించబడిన పాఠశాల విద్య ప్రారంభ దశలో పిల్లలకు బూస్టర్ డోసులను ఇవ్వాలని నిపుణులు కోరుతున్నారు. డిఫ్తీరియా, ధనుర్వాతం, పెర్టుస్సిస్ (కోరింత దగ్గు) మరియు పోలియో బారిన పడకుండా ఉండేందుకు ఇది తప్పని సరి అని వారు చెబుతున్నారు. 4 నుండి 6 సంవత్సరాల వయసు మధ్య ఇవ్వబడిన ఈ మోతాదు, పిల్లలు పెద్ద సమూహాలను చేరుకున్నప్పుడు మరియు కొత్త వాతావరణాలను ఎదుర్కొనేటప్పుడు రక్షణను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు.

ఇండియన్ నేషనల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ 6,10 మరియు 14 వారాలలో డీటీపీ టీకాలు, 16 నుండి 24 నెలలకు బూస్టర్‌తో కూడిన టీకాలు వేయాలని వివరిస్తుంది. పోలియో టీకాలు కూడా పాక్షిక మోతాదులలో ఇవ్వబడతాయి. అయితే, పిల్లలు పాఠశాల ప్రవేశ వయస్సు వచ్చే సమయానికి, ముందస్తు టీకాల నుండి రక్షణ తగ్గిపోయి, వారిని ఎక్కువ ప్రమాదంలో పడేస్తుందని పరిశోధనలు చెబుతున్నాయన్నారు. రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న సమాజాలలో సబ్‌క్లినికల్ ట్రాన్స్‌మిషన్ గుర్తించబడిన ప్రమాదంగా నిలుస్తుంది. కనుక ఈ బూస్టర్‌ను వ్యాధి నివారణ , ప్రజారోగ్య స్థిరత్వంలో ముఖ్యమైన భాగంగా నిలుస్తుందన్నారు.

ప్రభావవంతమైన కవరేజీకి మద్దతు ఇవ్వడానికి, ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ ఒకే మోతాదుతో నాలుగు వ్యాధుల నుండి రక్షించే ఆధునిక కాంబినేషన్ టీకాలను సిఫార్సు చేస్తుంది.

ఇవి పిల్లల పాఠశాల సంవత్సరాల్లో ఉపయోగకరంగా ఉంటాయి, ఇక్కడ అధిక-అనుసంధానిత వాతావరణాలు ప్రసార సామర్థ్యాన్ని పెంచుతాయన్నారు. ఇది షెడ్యూల్ చేయబడిన, సైన్స్ ఆధారిత రోగనిరోధకత ప్రయాణంలో భాగం, పాఠశాల ప్రవేశ వయస్సులో పిల్లలు ఎదుర్కొనే రోగ నిరోధక సమస్యలను అధిగమించడం కోసం ప్రత్యేకంగా అందించబడుతుంది.

ఇది ముందుగా ఆలస్యం అయిన ఏవైనా వదిలివేసిన మోతాదులను కవర్ చేసే అవకాశాన్ని కూడా అందిస్తుంది" అని అన్నారు. అవగాహన పెరుగుతున్న కొద్దీ, అనేక పాఠశాలలు అడ్మిషన్ ప్రక్రియలో నవీకరించబడిన టీకా రికార్డులను కోరడం ప్రారంభించాయి. తల్లిదండ్రులు తమ వైద్యులను సంప్రదించి,

విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే ముందు పాఠశాల ప్రవేశ వయస్సు బూస్టర్ పూర్తయ్యేలా చూసుకోవాలని అన్నారు.

## థామస్ కుక్ ఇండియా ఎస్‌ఓటీసీ ట్రావెల్ ప్రారంభించాయి ట్రావ్‌ష్యూర్

అవిశ్వాసపు కాలంలో వినియోగదారులకు నమ్మకాన్ని కలిగించే వినూత్నమైన, సమగ్రమైన భద్రతా ట్రావెల్ ప్రోగ్రామ్

శేరిలింగంపల్లి,జూలై 15 (ప్రజాజ్యోతి): థామస్ కుక్ (ఇండియా) లిమిటెడ్,దాని అనుబంధ సంస్థ ఎస్‌ఓటీసీ ట్రావెల్ కలిసి ,ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న అనిశ్చిత పరిస్థితుల్లో ప్రజల్లో ప్రయాణంపై మళ్లీ నమ్మకాన్ని కలిగించేందుకు, 'ట్రావ్‌ష్యూర్' పేరుతో వినూత్నమైన ట్రావెల్ భద్రతా కార్యక్రమాన్ని ప్రారంభించాయి. అత్యవసర పరిస్థితుల్లో పూర్తి మద్దతు ఆర్థిక రక్షణను అందించే ఈ కార్యక్రమం,ప్రయాణాన్ని ఒత్తిడి లేకుండా మరింత సురక్షితంగా మార్చడం లక్ష్యంగా కలిగి ఉంది.ఈ కార్యక్రమ విమాన సర్వీసుల రద్దు,యుద్ధం లేదా యుద్ధోపమాన పరిస్థితులు, రాజకీయ అశాంతి,అల్లర్లు, గగనతల మూసివేత వంటి ప్రయాణ సంబంధిత అత్యవసర పరిస్థితుల నుంచి రక్షణనుఅందిస్తుంది.ట్రావ్‌ష్యూర్ ఉద్దేశ్యం వినియోగదారులకు ఆత్మవిశ్వాసాన్ని కలిగించడం మీరు ప్రతి దశలో రక్షితులయ్యారని తెలుసుకుని ధైర్యంగా ప్రయాణించేందుకు శక్తిని ఇవ్వడం .ట్రావ్‌ష్యూర్ కేవలం ఒక సర్వీస్ మాత్రమే కాదు ఇది మా వినియోగదారులు ప్రపంచాన్ని ధైర్యంగా అన్వేషించేందుకు ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చే ప్రగతిశీలమైన ముందడుగు,ఎందుకంటే వారిని ప్రతి అడుగులోనూ థామస్ కుక్ యొక్క ట్రావ్‌ష్యూర్ బలంగా నిలబెడుతుంది.ఎస్‌ఓటీసీ ట్రావెల్ హాలిడేస్ %&% కార్పొరేట్ టూర్స్ ప్రెసిడెంట్ కంట్రీ హెడ్ శ్రీ ఎస్.డి. నందకుమార్ మాట్లాడుతూ ఎస్‌ఓటీసీగా మేము ఇది స్పష్టంగా అర్థం చేసుకు న్నాము ఈ రోజుల్లో భారతీయ ప్రయాణికులు ప్రపంచాన్ని అన్వేషించాలన్న ఆసక్తితో ఉన్నప్పటికీ, అనిశ్చితులపట్ల జాగ్రత్తగా ఉంటారు.ఈ భావాన్ని గమనించి, ట్రావ్‌ష్యూర్ అనే మా చర్యను సూక్ష్మంగా రూపొందించాం.బలమైన రక్షణ మరియు భరోసాను అందించడం ద్వారా, ట్రావ్‌ష్యూర్ మా వినియోగదారులకు ఆర్థిక ఆందోళనలు లేకుండా వారి కలల సెలవులను ప్లాన్ చేసుకునే శక్తిని ఇస్తుంది.ఇది ట్రస్టును మరింత బలోపేతం చేయడంలో,ట్రావెల్‌పై నమ్మకాన్ని కొత్త రీతిలో నిర్వచించడంలో ఒక కీలకమైన అడుగు.మా ప్రయాణికులు సురక్షితంగా,మద్దతుతో ఉన్నారని భావిస్తూ, స్వేచ్ఛగా ప్రపంచాన్ని అన్వేషించేందుకు వీలు కల్పించడం లక్ష్యంగా ఇది రూపొందించబడింది.

## కాంగ్రెస్ పార్టీలో పార్టీ కోసం కష్టపడ్డ నాయకులకు పదవులు పొందాలి

ఏజీపీ న్యాయవాది బైకని కుమార్ యాదవ్

మొయినాబాద్ కాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షులు కుమార్ యాదవ్



మొయినాబాద్ జూలై 15 (ప్రజా జ్యోతి ) మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్ నగర్ వార్డుకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బైకని కుమార్ యాదవ్, మంగళవారం రోజు ప్రజా జ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ నాయకులకు కార్యకర్తలకు పదవుల ఇవ్వాలని కుమార్ యాదవ్ తెలిపారు,మొయినాబాద్ మండలం మరియు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మండల అధ్యక్షుల గురించి మున్సిపల్ అధ్యక్షుల గురించి పదవుల గురించి దరఖాస్తు పెట్టుకోమని జరిగింది,అయితే కొంతమంది నాయకులు ముందుగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ అర్థమయ్యే విధంగా చెప్పారు, 2017 ఉన్నవాళ్లకు పదవులు అయితే మా హిమాయత్ నగర్ నుంచి పల్లగుల్ల అశోక్ యాదవ్ గత నాలుగు నెలల క్రితం వచ్చాడు, ఇప్పటి కూడా కడవ కప్పుకోలేదు అతన్ని ఇందిరమ్మ కమిటీ మెంబర్ చేశారు ,మరియు మున్సిపల్ అధ్యక్షునిగా కూడా పెట్టుకున్నారు, కొంతమంది మరి ఇంకా అధ్యక్షుని కోసం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోసం శ్రీరామ్ నగర్ కి చెందిన పట్నం రామ్ రెడ్డి, 2018 మాజీ ఎమ్మెల్యే రత్నం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, మరియు పదవిలిస్తే పిసిసికి రాష్ట్ర వివరాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ పూర్తి చేసి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేస్తామని చెప్పి ఎట్టి పరిస్థితిలో వీళ్లకు మాత్రం పదవులు ఇచ్చేదే లేదు ఎందుకంటే పది సంవత్సరాల పార్టీ గురించి కష్టపడుతున్నాము మండలంలో ఒక నాయకుడు అయినది ఆదిపత్యం నడవాలని వీళ్లకు ప్రోత్సవం చేస్తున్నారు,రోజైనా పార్టీ కార్యక్రమాలకు ధర్నాలు, రాష్ట్ర రోకాలు పాల్గొనంటే పోలీస్ రికార్డులలో ఇలా పేర్లు ఉన్నదా లేదా ఒక్కసారి చేయాలని, ఈ సందర్భంగా తెలియజేస్తున్న,

## మూసాపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా ఇస్లావత్ నాయక్ శుభాకాంక్షలు తెలిపిన అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు



కూకట్ పల్లి, జూలై 15 (ప్రజా జ్యోతి) :మూసాపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన డిప్యూటీ కమిషనర్ ఇస్లావత్ నాయక్ ని తెలంగాణ మున్సిపల్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో కలిసి శాలవా కప్పి, పూల మొక్క తో సన్మానించి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మూసాపేట్ మెడికల్ అధికారి డా.కార్తిక్, శానిటేషన్ సూపర్ వైజర్ జమీల్, సర్కిల్ జవాన్ లు యాదగిరి, పోచయ్య నాయకులు రమేష్, సాయి కుమార్, రూబిన్, వెంకటేష్, పవన్, రాములు, భూపాల్, సుభాష్ గౌడ్, రవి, తదితర ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరుచేసి వేయాలి

**బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర**

**14వ డివిజన్ సంజయ్ గాంధీ నగర్ కాలనీలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన**

**అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించిన కమిషనర్ శరత్ చంద్ర**






**రాజేంద్రనగర్, జులై 15 (ప్రజా జ్యోతి)** ప్రతి ఒక్కరూ ఇండ్లలోని వ్యాపార సముదాల్లోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త గా వేరుచేసి చెత్త బండ్లలో వేయాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా మంగళవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 14వ డివిజన్ సంజయ్ గాంధీ నగర్ కాలనీలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన,అండర్ గ్రౌండ%ా% డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అవసరమైన సలహాలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడు తూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనులలో ఎక్కడై నా నాణ్యత లోపాలు చేసినట్లు గుర్తిస్తే చర్యలు తప్పమ న్నారు.ప్రతి ఒక్కరు ఇండ్లలోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తగా మూడు డబ్బాలలో వేరు చేసి మున్సిపల్ కార్యాలయం నుండి వచ్చే చెత్త ఆటోలలో మాత్రమే వేయాలన్నారు. చెత్త బండ్లలో కాకుండా రోడ్డు పక్కన బయట ఎవరైనా చెత్తని వేస్తే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. వ్యాపార సముదాయ యజమానులు కూడా చెత్తను క్రమం తప్పకుండా చెత్త బండ్లోనే వేయాలన్నారు.ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు, చెత్త లేకుండా ఎప్పట కప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ యాదయ్య, ఏఈఈ రాజ్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి, వార్డు ఆఫీసర్ వసి అలీ, వర్క్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, శానిటరీ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కురుమలు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలి



**కందుకూరు కురుమ సంఘం నూతన కమిటీ ఎన్నిక**

**మండల అధ్యక్షుడుగా అచ్చన పాండు కురుమ**

**మహేశ్వరం జులై 15,(ప్రజా జ్యోతి)** కందుకూరు మండల కురుమ సంఘం నూతన కమిటీ ఎన్నిక కందుకూరు మండల కేంద్రంలో కురుమ సంఘము సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

మండల అధ్యక్షులుగా అచ్చన పాండు కురుమ ఆకుల మైలారం, ప్రధాన కార్యదర్శిగా సిద్ధాల శ్రీనివాస్ కురుమ ముచర్ల గార్లని సంఘము సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు అచ్చన పాండు మాట్లాడుతూ కురుమ కులస్థుల అభివృద్ధి కోసం ప్రయత్నిస్తామన్నారు, కురుమలు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని నీతి నిజాయితీకి మరు పేరు ఉన్న కురుమలని అదే నిబద్ధత తో అన్ని రంగాలలో కురుమలు ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమం లో మండల గౌరవ అధ్యక్షులు ఎగ్గిడి సత్తయ్య కురుమ, బండ ఆంజనేయులు కురుమ, ఎగ్గిడి చిన్న ఐలయ్య కురుమ, బక్క మల్లేష్ కురుమ, గౌర ప్రభాకర్ కురుమ, బండ నర్సింహా కురుమ, సరికొండ జగన్ కురుమ, ఎగ్గిడి కృష్ణ కురుమ, ఏకుల మహేందర్ కురుమ,మోటే జంగయ్య కురుమ,ఎమ్మిడి జంగయ్య కురుమ, దొడ్డి కృష్ణ కురుమ,ఏకుల మల్లేష్ కురుమ, దేవయ్య కురుమ, మోటే రమేష్ కురుమ,శేఖర్ కురుమ, నర్సింహా కురుమ, కుమార్ కురుమ,శ్రీరామ్ కురుమ, జగదీష్ కురుమ, సత్యం కురుమ, కృష్ణ కురుమ,మండలం లోని అన్ని గ్రామాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగ ఏర్పాట్లలో ప్రాంతాలలో నిర్లక్ష్యం



**కొప్పుల నర్సింహ్మా రెడ్డి**

**ఎల్బీనగర్ జులై 15, ప్రజా జ్యోతి ప్రతినిధి** పవిత్రమైన బోనాల పండుగను పురస్కరించుకొని, కేవలం హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాలలో మాత్రమే ఏర్పాట్లు చేసి, నగర శివారులో ఉన్న అమ్మవారి ఆలయాలను, ఆలయ పరిసర ప్రాంతాల వద్ద పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని జిహెచ్ ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వారితోపాటు కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ పవన్ కుమార్ శివారు ప్రాంతాల్లోని భక్తులకు కూడా సమగ్రంగా పండుగ సౌకర్యాలు అందు బాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ గారిని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..శివారు ప్రాంతాల్లోని అమ్మవారి ఆలయాల వద్ద విద్యుత్,భద్రత,శుభ్రత మరియు ఇతర మౌలిక వసతుల కల్పన అధిక సంఖ్యలో అమ్మవారి దేవాలయాల వద్దకు మహిళలు బోనాలు సమర్పించేందుకు వచ్చే మట్టి రోడ్లను ఫార్మేషన్,గుంతలు ఉన్న రోడ్ల వద్ద ప్యాచ్ వర్క్ లు వెంటనే అమలు చేయాలి అని, అదేవి ధంగా బోనాల సందర్భంలో నగర శివారుల నుంచి అధి కంగా టాక్సులు వసూలు చేస్తుండటంతో నగరం మొత్తం సమానంగా బోనాల పండుగ నిర్వహణకు చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం వ్యవహరించిన తీరులోనే కొత్త ప్రభుత్వం కూడా నగర శివారు ప్రాంతా లను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని గుర్తు చేశారు. కేవలం హైదరాబాద్, సికింద్రాబాద్లోని బోనాల పండుగలు ఉన్నట్టుగా వ్యవహరిస్తూ నగర శివారులో ఉన్న ప్రాంతా లను కూడా పట్టించుకో వాలని.భక్తుల హక్కులను, వారి సౌకర్యాలను కల్పించడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు స్పష్టం చేశారు.

# నిజం రాస్తే నేరమా..
# మరి ఇంత ఘోరమా

**జర్నలిస్ట్ కేపీ వాహనంపై దాడిని ఖండించిన కాంగ్రెస్..**

**ఇది ప్రజాస్వామ్య విరుద్ధమన్న మహమ్మద్ అలీ ఖాన్ బాబర్..**

**జర్నలిస్టులపై దాడికి ప్రతి దాడులు తప్పవన్న పి. రఘు**

**పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్**






నందిగామ, జూలై 15(ప్రజాజ్యోతి): పాత్రికేయులు తమ అక్షరాల ద్వారా నిజాలను వెలుగులోకి తెస్తే నేరమా వార్తలు రాశారని సంస్థలపై, వ్యక్తులపై, వాహనాలపై దాడులు చేస్తున్నారు.. మరి ఇంత ఘోరమా.. అంటూ షాద్ నగర్ కాంగ్రెస్ నాయకులు ధ్వజమెత్తారు. పట్టణంలోని రైతు కాలనీలో గల సీనియర్ జర్నలిస్టు ఎండి ఖాజా పాషా (కేపీ) వాహనం పై దాడి జరిగిన నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశాలతో ఆయన ఇంటికి వచ్చిన కాంగ్రెస్ నాయకులు కేపీని పరామర్శించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ మాట్లాడుతూ పత్రికలు, సోషల్ మీడియా ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమైన వార్తలను క్షణాలలో వెలుగు లోకి తీసుకువస్తూ స్థానికంగా కూడా ఎప్పటికప్పుడు ఇక్కడి కార్యక్రమాలను వెలుగులోకి తెస్తున్న కెపి సొంత వాహనంపై కొంతమంది దుండగులు దాడికి పాల్పడ డం దారుణం అన్నారు. దీనిపై పోలీసులు కచ్చితంగా దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల మహా న్యూస్ ఛానల్ సంస్థ పై దాడి, క్యూ న్యూస్ సంస్థ పై దాడి, ఇప్పుడు కేపీ వాహనంపై దాడులు ఇలాంటి చర్యల ద్వారా ప్రజాస్వామ్య విలువలను దిగజారిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి చర్యలకు ఎవరు పాల్పడ్డా సహించేది లేదని హెచ్చరించారు. దీనిపై ప్రభుత్వం కచ్చితంగా కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు.

**దాడికి ప్రతి దాడులే: పి.రఘు**

పాత్రికేయులపై ఎవరు దాడులకు పాల్పడిన ప్రతిదాడులు తప్పవని గిరిజన, ఆదివాసి కోఆర్డినేటర్ పి. రఘు హెచ్చరించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ పాత్రికేయులపై దాడులు రాష్ట్రవ్యాప్తంగా వెలుగులోకి వస్తున్నాయన్నారు. పార్కింగ్లో అన్ని వాహనాలు ఉండగా కేవలం జర్నలిస్టు కేపీని టార్గెట్ చేసి ఆయన వాహనాన్ని ధ్వంసం చేశారని స్పష్టమవుతుందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో దీనిని ప్రతి ఒక్కరు ఖండించాలని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో సైతం ఎలాంటి దాడులు లేకుండా పోరాటాల ద్వారా సమస్యను సాధించుకున్న చరిత్ర మనకు ఉందని అన్నారు. విలేకరులు వాస్తవాలు రాయకూడదు అనడం సరికాదని, ప్రజాస్వామ్య దేశంలో హక్కులను గౌరవిస్తూ విలువలను కాపాడుకుంటూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. అన్నదమ్ముల్లా జీవిస్తున్న తెలంగాణలో రాయలసీమ సంస్కృతిని తీసుకు వస్తున్నారని ఆరోపించారు. పోలీసులు దీన్ని సీరియస్ గా తీసుకొని కఠిన చర్యలు చేపట్టాలని అన్నారు. జర్నలిస్ట్ కేపీకి అండగా ఉన్నామని చిల్లర మొక్కలు దాడికి పాల్పడితే సహించబమని హెచ్చరించారు. మాజీ పురపాలక చైర్మన్ అగ్గనూరు విశ్వం మాట్లాడుతూ విలేకరులు వార్తలు రాస్తే దానికి సమాధానం చెప్పాల్సింది పోయి ఇలా దాడులు చేయడం ఎక్కడి సంప్రదాయమని ప్రశ్నించారు. ఇలాంటి వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.

**కేపీకి హాని చేసేందుకే - విశ్వం**

జర్నలిస్టు కెపి పై దాడి చేసినందుకే ఈ కుట్ర జరిగినట్టు తమ అనుమానాలు ఉన్నాయని షాద్ నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ అగ్గనూర్ విశ్వం స్పష్టం చేశారు. అర్ధరాత్రి జరిగిన ఈ ధ్వంస రచనలో కె.పి కనిపించకుండా పోయేసరికి అతని వాహనంపై కొందరు కసి తీర్చుకున్నారని ఇది అర్థమవుతుందని ఆయన అన్నారు. ఇలాంటి సంఘటనలు సమాజంలో మంచివి కావాలని భౌతిక దాడులు అందరూ ప్రారం భిస్తే పరిస్థితి వేరే లాగా ఉంటుందని విశ్వం హెచ్చరించారు.

**జర్నలిస్టుల జోలికి వస్తే ఖబర్దార్ - అందే మోహన్**

జర్నలిస్టుల జోలికి ఎవరు వచ్చినా యువజన కాంగ్రెస్ ఊరుకోదని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందేమోహన్ హెచ్చరించారు. జర్నలిస్టు కేపీని పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారూ. ఇలాంటి సంఘటనలను ఎవరు ఉపేక్షించబోరని పేర్కొన్నారు. తమ్ము ధైర్యం ఉంటే ముందరికి రావాలని ఇలా వెనుక చాటు పిరికిపంద చర్యలు చేయడం మంచి లక్షణం కాదని సమాజం ఇవన్నీ చూస్తుందని పేర్కొన్నారు. ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని మరోసారి ఈ పునరా వృతమైతే ప్రతి దాడులు తప్పవని హెచ్చరించారు. జర్నలిస్ట్ కేపీని కలిసి పరామర్శించిన వారిలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెన్నయ్య, సోలిపూర్ రాజేష్, కుమార్ గౌడ్, సయ్యద్ ఖదీర్, మార్గం రాజేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధోసమైన వాహనాన్ని కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు.

# మున్నూరు కాపులకు ఓరియంటేషన్
# శిక్షణ తరగతులు నిర్వహించడం హార్షనీయం

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**శిక్షణ తరగతులు విజయవంతం**

**రాష్ట్ర అధ్యక్షులు పుటం పురుషోత్తం రావు**



శేరిలింగంపల్లి,జూలై 15 (ప్రజాజ్యోతి): కుల మతాలకు అతీతంగా ఐక్యతతో ముందుకు సాగుతేనే రాజకీయ మనుగడ సాధ్యమవుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మున్నూరు కాపులకు రాజకీయ పార్టీల తరహాలో ఓరియంటేషన్ శిక్షణ తరగతులు నిర్వహించడం శుభ పరిణామనీ ఆయన అన్నారు.బడుగు బలహీన వర్గాలు ఏకతాటిపై రావాల్సిన అవసరం ఉందని అన్నారు. చందానగర్ లోని సుప్రజ గార్డెన్స్ లో మంగళవారం మున్నూరు కాపు లకు ఒకరోజు ఓరియంటేషన్ శిక్షణ తరగతుల సదస్సుకు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు.కార్యక్రమానికి మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కూడా ఇలాంటి శిక్షణా తరగతులను నిర్వహించామని అన్నారు.మున్నూరు కాపుల నాయకత్వం గ్రామస్థాయిలో బలోపేతం చేయాలని సూచించారు. ఆత్మ గౌరవ భవనం కోసం గత ప్రభుత్వం మంజూరు చేసిన ఐదు కోట్ల రూపాయలు తిరిగి మున్నూరు కాపు భవనం నిర్మాణం కోసం మంజూరు అయ్యేలా కృషి చేస్తానని, అదే విధంగా అందులో మున్నూరు కాపులు పేరు చివరన పటేల్ అని వచ్చేలా గెజిట్ లో నమోదు అయ్యేలా కృషి చేస్తానని ఆది శ్రీనివాస్ హామీ ఇచ్చారు. మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా మున్నూరు కాపుల సంక్షేమం కోసం సంఘ నిర్మాణం కార్యక్రమం ఉంటుందని అన్నారు. వామపక్షాలు తదితర పార్టీల తరహాలో మున్నూరు కాపులకు ఒకరోజు శిక్షణా తరగతులు నిర్వహించడం మున్నూరు కాపు సంఘానికే గర్వకారణం అని అన్నారు. టిఎస్పీ పిసి మాజీ సభ్యులు విటల్, జలమండలి కార్పొరేషన్ మాజీ చైర్మన్ వి.ప్రకాష్, రౌతు కనకయ్య, మున్నూరు కాపుల విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జున్ ససాలా ఓరియంటేషన్ శిక్షణా తరగతులలో వివిధ అంశాలపై బోధించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, అపెక్స్ కమిటీ సభ్యులు గాలి అనిల్ కుమార్.మీసాల చంద్రయ్య, తూడి ప్రవీణ్,సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ లు డాక్టర్ బుక్క వేణుగోపాల్,డాక్టర్ జెఎన్ వెంకట్, చల్లా హరిశంకర్, మహిళా వింగ్ ప్రెసిడెంట్ బండి పద్మ, కోశాధికారి సత్యనారాయణ ప్రసంగించగా, ఉపాధ్యక్షులు వాసాల వెంకటేశ్వర్లులు రాష్ట్రంలోని నియోజకవర్గ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.